www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అనుబంధ సంచిక**

ఆదివారం 15, సెప్టెంబర్ 2024 పేజీలు : 4

## పోషకాహారం తీసుకోవాలి

- అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఎనీమియా నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వివరాలు 2లో



- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- పెద్దపల్లిలో బైపాస్ రోడ్డు నిర్మాణం
- రూపు నారాయణపేట మానేరు నదిపై వంతెన నిర్మిస్తాం
- ఒకే రోజు పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపు 80 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చర్యలు
- మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు
- పెద్దపల్లిలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

2లో..

# పత్తిపాక రిజర్వాయర్‌తో సాగునీటి సమస్య చెక్

ఎస్సారెస్పీ టెయిల్ ఎండ్ ప్రాంతాల సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో పాటు విస్తృతంగా పర్యటించారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలోని 132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు , ఎస్ఈ ఎన్.పి.డి.సి.ఎల్ బోన నిర్మాణ పనులకు, పెద్దపల్లి పట్టణంలోని మార్కెట్ యార్డ్ 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, పెద్దరాతి పల్లి 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, అమృత్ 2.0, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి కింద చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులకు, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

● పెద్దపల్లి, ప్రతినిధి
అక్షరం న్యూస్

## రాజ్యాధికారమే లక్ష్యంగా సాగుదాం..

### మున్నూరుకాపులు...ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** రాజ్యాధికారమే లక్ష్యంగా, ధ్యేయంగా ముందుకు సాగుదామని మున్నూరు కాపులు, బీసీలకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. బీసీలు అన్ని రంగాలలో బాగా వెనుకబడి పోయారని,గత ప్రభుత్వంతో పోల్చితే ఈసారి అసెంబ్లీలో ప్రాతినిధ్యం తగ్గిందని ఆవేదన వ్యక్తంచేశారు. "ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ (టాప్)" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్ శివార్లలోని నాగారం ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత తెలంగాణలో మున్నూరుకాపు మంత్రి లేని సందర్భాన్ని మనమిప్పుడు చూస్తున్నా మన్నారు. త్వరలో

మిగతా2 లో..

# యుద్ధ ప్రాతిపదికన రైతులకు సాగునీరు అందించాలి

- రాష్ట్ర రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- 4 రోజులలో పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు వదలాలి..
- భారీ వరదల కారణంగా 10 వేల 300 కోట్లకు పైగా నష్టం
- ఇండ్లు పూర్తిగా నష్టపోయిన వారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..
- పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం..

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** యుద్ధ ప్రాతిపదికన పాలేరు ఎడమ కాల్వ గండి పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందజేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా కూసుమంచి మండలం హట్యా తండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి ప్రదేశాన్ని పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు, శాశ్వత పునరుద్ధరణ పనులు, ప్రధాన కాల్వ స్లాబ్ పునరుద్ధరణ మొదలగు వివరాలను మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాల్వ పరిశీలించి

మిగతా2 లో..


## గణేష్ నిమజ్జనం కోసం ట్రాఫిక్ అంక్షాలు..

\- పోలీస్ కమిషనర్



**ఖమ్మం/ తల్లాడ ( అక్షరంన్యూస్):** గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో (సెప్టెంబర్-16) సోమవారం నాడు వాహనదారులు గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర జరిగే రూట్లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లా పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ , R&B, వైద్య విద్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా

మిగతా2 లో..



## పత్తిపాక రిజర్వాయర్‌తో సాగునీటి సమస్య చెక్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం జెండా చౌరస్తా ప్రాంగణంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లిఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలి మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర బడ్జెట్ లో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించడం జరిగిందని, ప్రజల చిరకాల వాంఛ పత్తిపాక తప్పనిసరిగా నిర్మిస్తామని అన్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు అనే భావించి ఎస్సారె- స్పీ ప్రాజెక్టు నిర్మించడం వల్లే పెద్దపల్లి ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు, ఓదెల మండలంలో మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులు సైతం ప్రజా ప్రభుత్వం మంజూరు చేసి సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై ఉన్న లిఫ్ట్ కోసం అవసరమైన సబ్ స్టేషన్ నిర్మాణ పనులను వెంటనే మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చిందని, ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజల అవసరాల కోసం మాత్రమే ఉంటుందని అన్నారు. పెద్దపల్లిలో భవిష్యత్తు అవసరాలు దృష్టిలో పెట్టుకుని 30 కోట్ల రూపాయలతో 5 సబ్ స్టేషన్ పనులు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అమృత్ 2.0 , టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 50 కోట్ల నిధులతో త్రాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రజల భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకొని 10 వేల కోట్ల రూపాయలతో పెద్దపల్లి జిల్లాలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం మంజూరు చేశామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ప్రతినెల మహిళ ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం 400 కోట్లు ఖర్చు చేస్తుందని ఉపముఖ్యమంత్రి తెలిపారు.

మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగే దిశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలకు రాబోయే ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు తీసుకొని వస్తామని, వీటిని మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసే ప్రతిపాదనలు పరిశీలిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో 132/33కేవి సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశామని, పైలెట్ ప్రాజెక్టు కింద అక్కడ సమీపంలో మరో 12 ఎకరాల భూమి సేకరించి మహిళల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రభుత్వం కల్పించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న లిరాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులి మాట్లాడుతూ, సబ్ స్టేషన్ల నిర్మాణం, అమృత్ 2.0 క్రింద 25 కోట్లతో త్రాగునీటి సరఫరా పనులు, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. యువతకు ఉపాధి అందించే దిశగా టాస్క్ రీజనల్ సెంటర్ ను పెద్దపల్లిలో ఏర్పాటు చేశామని అన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కింద ఈ సంవత్సరం 3500 ఇండ్లు పెద్దపల్లి నియోజకవర్గం లో మంజూరు చేయబోతున్నామని తెలిపారు. రైతు సోదరులకు 2 లక్షల రుణమాఫీ పథకం అమలు చేశామని, సాంకేతిక సమస్యలను పరిష్కరించి మిగిలిన అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ కచ్చితంగా చేయడం జరుగుతుందని అన్నారు. గడిచిన 9 నెలల కాలంలో ఒక్కటి తర్వాత ఒక్కటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజు ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.

లిలి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావులి మాట్లాడుతూ పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని, అదేవిధంగా పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెద్దపల్లి నుంచి జమ్మికుంట పోయే రోడ్డు పొత్కల్లపల్లి నుంచి వెళ్లే విధంగా రోడ్డు వేస్తే 14 కిలో మీటర్లు తగ్గుతుందని , ఓదెల మండలం శ్రీరాంపూర్ మండలంలోని రైతులకు చాలా ఉపయోగపడుతుందని, ఆ బ్రిడ్జి త్వరగా మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

పెద్దపల్లి నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు ప్రతిపాదనలు సైతం పరిశీలించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డీఓలు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## .. సాగునీరు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడానికి చేపట్టే పనులతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులు కూడా సమాంతరంగా జరగాలని మంత్రి అన్నారు. ఎడమ కాల్వ గండి పూడిక పనులు 24 గంటల పాటు జరగాలని, ఇక్కడ అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, కాల్వ తవ్వకం, లైనింగ్ పనులు సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కాల్వ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించి, 4 రోజులలో పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు వదలాలని, కాల్వ యూటీ స్లాబ్, పాలేరు ఎడమ కాల్వ శాశ్వత పునరుద్ధరణ పనులు సైతం చేపట్టి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. భారీ వరదల వల్ల కలిగిన నష్టాలపై మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అతి భారీ వర్షాలు, వరదల కారణంగా దాదాపు 10 వేల 300 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని అన్నారు. గంటల వ్యవధిలో 37 నుండి 38 సెంటీమీటర్ల మేర కుంభవృష్టి లాంటి వర్షం కురవడం వల్ల వాగులు, వంకలు ఏకమై భారీ ఎత్తున వరదలు వచ్చి ఇండ్లు, పశువులు, పంట పొలాలు, రోడ్లు, బ్రిడ్జిలు పెద్ద ఎత్తున నష్టపోయామని, దీనికి సంబంధించి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. అదేవిధంగా మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులు, కొన్ని చెరువులు దెబ్బతిన్నాయని వీటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, ఆ పనులను నేడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించామని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వరద సహాయం కోసం అభ్యర్థన చేసి సమాంతరంగా ప్రజలను ఆదుకునే దిశగా రాష్ట్రం పనిచేస్తుందని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారాన్ని త్వరలోనే అందజేయడం జరుగుతుందని, పూర్తి స్థాయిలో ఇల్లు నష్టపోయిన ప్రజలకు నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల క్రింద 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. వరదల కారణంగా పాక్షికంగా ఇండ్లు దెబ్బతిన్న వారికి 16 వేల 500 రూపాయల ఆర్థిక సహాయం అందించామని, కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం అందిన తర్వాత రైతులకు మరింత సాయం అందించే దిశగా తమ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో ఉన్న 8 బెటాలియన్లలో ఒక్కో బెటాలియన్ నుండి 100 మంది పోలీస్ సిబ్బందిని ఎంపిక చేసి వరద సహాయక చర్యలపై ప్రత్యేక శిక్షణ అందించి, కావాల్సిన పరికరాలు సమకూర్చి, వరద సహాయం కోసమే ప్రత్యేకంగా కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో వచ్చే విపత్తుల నుంచి ప్రజలను రక్షించేందుకు అవసరమైన పడవలు, ఇతర సామాగ్రి పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి సన్నద్ధమవుతామని మంత్రి తెలిపారు. వరదలను పరిశీలించేందుకు మన రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రుల సహకారం తీసుకుని అధిక సహాయం సాధన దిశగా కృషి చేస్తామని, వచ్చేవారం ప్రధానమంత్రి, కేంద్ర హెూం మంత్రుల సమయం తీసుకొని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మంత్రుల బృందం వెళ్లి విపత్తు సహాయం కోసం ప్రతిపాదనలు అందిస్తామని, విపత్తు సమయంలో ఎలాంటి బేషజాలకు తమ ప్రభుత్వం పోదని, మన రాష్ట్రానికి అత్యధికంగా కేంద్రం నుంచి విపత్తు సహాయం సాధన దిశగా కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఇరిగేషన్ ఇఇ లు వెంకటేశ్వర రావు, అనన్య, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, తదితరులు ఉన్నారు.

## పోషకాహారం తీసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల/ గంభీరావుపేట/ (అక్షరం న్యూస్):** గర్భిణులు,బాలింతలు,పిల్లలు పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఎనీమియా నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాలు ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కాగా, గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేపడుతున్న తీరును పరిశీలించారు. ముందుగా పరీక్షల కోసం ఎందరు వచ్చారో ఆరా తీసి,వివరాలు నమోదు చేసిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పరీక్షలు చేస్తుండగా పరిశీలించారు. లింగన్నపేట పీ హెచ్ సీ లో ఎందరి పరీక్షలు చేశారో వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు.

## రాజ్యాధికారమే లక్ష్యంగా సాగుదాం..

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుందని భావిస్తున్న మంత్రివర్గ విస్తరణలో మున్నూరు కాపుకు ఇతర బీసీలకు స్థానం లభించాలని కోరుకుంటున్నానన్నారు. ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ ఆవిర్భావం శుభ పరిణామమని,దీన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానన్నారు. ఈ ట్రస్ట్, దీనికి ముందు ప్రారంభించబడిన పటేల్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్,మున్నూరుకాపు సంఘం మరింత సమన్వయంతో ముందుకు సాగుతూ బలోపేతం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ టాప్ దేశవిదేశాలలో వివిధ రంగాలలో ఉన్నతంగా ఎదిగిన మన వారి నుంచి నిధులు సేకరించి సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎంపీ వద్దిరాజు సలహానిచ్చారు. మనం విద్యా ,ఉద్యోగ రంగాలలో రాణించగలిగినా, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక, రాజకీయ రంగాలలో వెనుకబడి పోయామని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. ఆ యా రంగాలలో మనం అభివృద్ధి చెందేందుకు ఆత్మస్థైర్యం,ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని హితవు పలికారు. మహిళల రిజర్వేషన్స్ బిల్లు అమలు కావాలంటే కులగణన తప్పక చేయాల్సిందేనని,వచ్చే ఎన్నికలలో వారి ప్రాతినిధ్యం పెరగడం తథ్యమన్నారు. తన ఎంపీ నిధుల నుంచి జగిత్యాల జిల్లాకు చెందిన మిచ్చమ్మ చారిటీస్,ఈ ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ కు ఒక్కొకటి చొప్పున రెండు అంబులెన్స్ వాహనాలను త్వరలో అందజేస్తానని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు. అలాగే,భక్తుల కోసం వేములవాడ బస్టాండ్ నుంచి ఆలయం వరకు బస్సు సౌకర్యం కల్పిస్తానని చెప్పారు. ఈ సమావేశానికి మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కోర్ కమిటీ సభ్యులు రౌతు కనకయ్య అధ్యక్షత వహించగా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్, మున్నూరు కాపు ప్రముఖులు డాక్టర్ జే.ఎన్.వెంకట్, మరికల్ పోత సుధీర్ కుమార్, సత్తు మల్లేష్,ఎర్రా నాగేందర్,మీసాల చంద్రయ్య, ఊసా రఘు, లవంగాల అనిల్,పడాల భిక్షపతి, తెల్లా శ్రీధర్,తాడెం రమేష్, తోట వెంకటప్రసాద్, తెల్లా మురళీధర్,నేతి మంగమ్మ, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,గాలి శ్రీనివాస్ తదితరులకు జ్ఞాపికలు ప్రదానం చేసి గౌరవించారు.

## గణేష్ నిమజ్జనం కోసం ట్రాఫిక్ ఆంక్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ తెలిపారు . విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలలో సీసీ కెమెరాలు, బారికేడ్లను ఏర్పాటు చేసి నిరంతరం పోలీస్ నిఘాలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం డివిజన్‌లోని సుమారు ఏడు వందలు గణేష్ విగ్రహాలను రెండు ప్రాంతాలలో నిమజ్జనం చేస్తారనే అంచన వుందని తెలిపారు. సకాలంలో నిమజ్జనం ముగిసేవిధంగా ఉత్సవ కమిటీలు చొరవ తీసుకొవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ఒక్కొక్క వాహనం వేంటా ఇద్దరని మాత్రమే లోనికి అనుమతించాలని ఆదేశించారు. అన్నివర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తూ గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరిగేలా తమవంతు సహకారం అందించాలని కోరారు. శోభయాత్రలో సౌండ్ సిస్టమ్ , డిజెల , లేజర్ కిరణాలు వినియోగించడం నిషిద్ధమని తెలిపారు, వాహనాల డ్రైవర్లు మద్యం, మత్తు పానీయాలు సేవించవద్దని నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, నిర్వహులు పూర్తి సహకారం అందించారని అదే స్ఫూర్తితో పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అడిషనల్ డీసీపీలు నరేష్ కుమార్ ,ప్రసాద్ రావు, విజయబాబు తో పాటు సుమారు 700 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### పోలీస్ బందోబస్తు

ACP -7, CIs-18, SIs 62, ASI/HCs -175, PCs-405, HGs -159 .

### ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర కొనసాగించవలసిన మార్గాలు

1. మామిళ్లగూడెం ఏరియా గణేష్ విగ్రహాల ఊరేగింపు మయూరి సెంటర్-కిన్నెర- ZP సెంటర్ - చర్చి కాంపౌండ్ - ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి. 2. RTA కార్యాలయం/బ్యాంక్ కాలనీ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు NTR circe- ఇల్లందు X రోడ్డు- ZP సెంటర్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. 3. రోటరీ నగర్, ఇందిరానగర్ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు మమత ఎక్స్ రోడ్ చర్చి కాంపౌండ్ - ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. 4. కస్బాబజార్ మరియు కమాన్‌బజార్ ప్రాంతంలో గణేష్ విగ్రహాల ఊరేగింపు చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. 5. గొల్లగూడెం మరియు శ్రీ నగర్ కాలనీ - లకారం ట్యాంక్ బండ్ ప్రాంతం నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు ట్యాంక్ బండ్- టాటా మోటార్స్-చెర్వుబజార్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. 6. శ్రీరామ్‌హిల్స్, ముస్తఫానగర్ ప్రాంతం నుంచి గణేష్ విగ్రహాల ఊరేగింపు ముస్తఫానగర్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. 7. ఖమ్మం వైరా రోడ్డు ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు %గ్రా% సెంటర్ చెర్వుబజార్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. 8. సారధినగర్ గాంధీ చౌక్ ప్రాంతం గాంధీ నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు గాంధీచౌక్- నాయుడు సిల్వ్- పిఎస్ ఆర్ రోడ్- గుంటిమల్లన్న - ట్రంక్ రోడ్- నయాబజార్ మున్నేరు నిమజ్జనం పాయింట్..

### గణేష్ నిమజ్జనం అనంతరం వాహనాల తిరుగు ప్రయాణం..

1. మున్నేరు - పంపింగ్ వెల్ రోడ్డు - త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ - హరకర బావి సెంటర్ -మూడు బోమ్మల సెంటర్ -బోస్ బోమ్మ సెంటర్ - చర్చికంపౌండ్ 2. మున్నేరు - పంపింగ్ వెల్ రోడ్డు - త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ - హరకర బావి సెంటర్ -మూడు బోమ్మల సెంటర్ -బోస్ బోమ్మ సెంటర్ - చర్చికంపౌండ్-ZP - ఇల్లందు X రోడ్డు - ఎన్టీఆర్ సర్కిల్ లేదా మమత సర్కిల్ మీదుగా వెళ్ళగలరు. 3. ప్రకాష్ నగర్ మున్నేరు - సెయింట్ జోసెఫ్ సెంటర్ - చర్చి కంపౌండ్ 4. ప్రకాశనగర్ బ్రిడ్జి మరియు కాల్వఒడ్డు బ్రిడ్జిల ద్వారా ఇరువైపులా అన్నిరకాల వాహనాల రాకపోకలు గణనాదుల నిమజ్జన కార్యక్రము పూర్తయ్యేవరకు నిషేదము %Road close)

2. రాపర్థినగర్-కరుణగిరి బ్రిడ్జి ద్వారా సాధారణ వాహనములను మాత్రమే అనుమతించబడును కావున ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని విజ్ఞప్తి. 3. మయూరి బ్రిడ్జి మీద నుంచి నిమర్జనం సమయంలో వాహనాల రాకపోకలు నిషేధం మరియు గణనాదుల ఊరేగింపు మయూరి బ్రిడ్జి మీదుగా అనుమతించబడదు. 4. నిమజ్జనం అనంతరం రాపర్తి నగర్, న్యూ బస్టాండ్, ఎన్టీఆర్, మమత వైపు వెళ్ళు వాహనాలు నెహ్రూ సర్కిల్ నుంచి ఎఫ్ సిఐ గౌదాం ల మీదుగా అనుమతి లేదు. అట్టి వాహనాలు కాలవొడ్డు, త్రి టౌన్ పోలీస్ స్టేషన్, మిర్చి మార్కెట్, చర్చ్ కాంపౌండ్, చెరువుబజార్, జెపి రోడ్డు మీదుగా వెళ్ళగలరు.

### ఖమ్మం రూరల్ మండలం నుండి గణేష్ విగ్రహాల నిమజ్జనం పాయింట్ మరియు వచ్చే మార్గాలు

1. నాయుడుపేట, జలగంనగర్, పెద్ద తండా, సాయిప్రభాతనగర్, సాయి గణేష్ నగర్, సూర్య నగర్, కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి ప్రాంతములోని గణనాదుల నిమజ్జనము నాయుడుపేటవైపు ఏర్పాటు చేసిన మున్నేరు నది రాంప్ ద్వారా నిమజ్జనం చేయవలెను

2. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని తీర్ధాల, మంగళగూడెం, మద్దివారిగూడెం, పోలిశెట్టిగూడెం, గూడూరుపాడు, తనగంపాడు, కస్న తండ, కాచిరాజుగూడెం, ఎం వి పాలెం, ఆరెకోడు, ఆరెకోడు తండ, వల్య తండ, పిట్టలవారిగూడెం, పోలే పల్లి, గోల్లపాడు ,పల్లెగూడెం గ్రామాల గణనాదులు తీర్థాల వద్ద మున్నేరులో నిమర్జనం చేయవలెను.

## మిలాద్ ఉన్ నబీ (పండుగ) సందర్భంగా గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 14/ అక్షరం న్యూస్ : మిలాద్ ఉన్ నబీ (పండుగ) సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో జరిగే గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. మిలాద్ ఉన్ నబి (పండుగ) ఉన్నందున ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా గిరిజన దర్బార్ రద్దు చేయడం జరిగిందని, గిరిజనులు ఇట్టి విషయాన్ని గమనించి అర్జీలు సమర్పించడానికి భద్రాచలం లోని ఐటీడీఏ కార్యాలయంకు రావొద్దని ఆయన తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్):** శ్రీ గణేష్ పద్మశాలి ఉత్సవ కమిటీ 19వ వార్షికోత్సవం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు మహా అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. శని వారం అన్నదాన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కుమారుడు తుమ్మల యుగేందర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ అనేక గణేష్ మండపాలను దర్శించుకోవడం జరిగిందని అదేవిధంగా పద్మశాలి కళ్యాణ మండపం నందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఖమ్మం నగరంలో వరదలు రాకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కామర్తపు మురళి, అన్నప్రసాద దాత అమృతం శ్రీనివాస్,ఉత్సవ కమిటీ సభ్యులు గుడ్ల వీరభద్రం, కూరపాటి సతీష్, అమృతం మల్లికార్జున్, చిలుకోటి శ్రీనివాస్, గడ్డం భాస్కర్, గంజి రవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి మోక్షిత్ వీర మణికంఠను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య – భద్రమ్మ ల మనవడు (సుంకర నరేష్ – అనూష దంపతుల కుమారుడు) సుంకర మోక్షిత్ వీర మణికంఠ మొదటి పుట్టినరోజు వేడుక అన్నారుగూడెం గ్రామంలో వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకకు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారి మోక్షిత్ వీర మణికంఠను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,ఉన్నతమైన విద్యనభ్యసించి,ఉన్నత స్థాయిలో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,సుంకర రోశయ్య, సుంకర రాజారావు, సుంకర రామయ్య తదితరులు పాల్గొన్నారు..

# త్వరలో సింగరేణి ఉద్యోగుల కోసం ట్రాన్స్ ఫర్ పాలసీ

**- ఆన్లైన్లో ఉద్యోగుల బదిలీలు, విజ్ఞప్తులు స్వీకరణకు యాప్**
**- రెండు నెలల్లో సింగరేణిలో ఈ -ఆఫీస్**
**- అన్ని గనుల డిజిటలీకరణ.. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ**
**- ఉత్పాదకత పెంపుపై నూతన ఉద్యోగులకు అవగాహన కల్పించాలి**
**- పర్సనల్ విభాగం సమీక్షలో సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడి**




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సింగరేణి కాలరీస్ లో పేపరు రహిత కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలుగా రెండు నెలల్లో ఈ–ఆఫీసును అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ తెలిపారు. పర్సనల్ విభాగం పనితీరుపై శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణిలో పనిచేస్తున్న అధికారుల బదిలీ విషయంలో ప్రత్యేక పాలసీ ఉందని.. కానీ 40 వేల మంది కార్మికుల కోసం ఇప్పటి వరకు బదిలీ విధానం లేదని.. దీనిపై త్వరలోనే ట్రాన్స్ఫర్ విధానాన్ని రూపొందించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా బదిలీ విధానాన్ని రూపొందించాలని సూచించారు. ఏడాదిలో నిర్ణీత నెలల్లోనే బదిలీల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా ఉత్పత్తిపై ప్రభావం ఉండదన్నారు.అలాగే సంస్థలో మరింత పారదర్శకత పెంచడానికి వీలుగా ఆన్లైన్ ద్వారా బదిలీ విజ్ఞప్తులు, ఇతర వినతుల స్వీకరణకు ప్రత్యేక అప్లికేషన్ ను రూపొందించాలని ఐటీ విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. దీని వల్ల ఉద్యోగులకు అత్యంత సౌలభ్యంగా ఉంటుందని, సుదూర ప్రాంతాల నుంచి విజ్ఞప్తి పత్రాలతో ఉద్యోగులు కార్పోరేట్ కార్యాలయాలకు రావడం తగ్గుతుందని, పారదర్శకత పెరుగుతుందన్నారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన బదిలీ వర్కర్లు డ్యూటీలకు గైర్హాజరు ఎక్కువగా అవుతున్నారని, దీనిపై దృష్టి సారించాలని, వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని, తద్వారా ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలని సూచించారు. మహిళా ఉద్యోగుల సేవలను గనుల్లో సద్వినియోగం చేసుకోవడానికి వీలుగా రక్షణ విధానాలను( ఎస్వోపీ) రూపొందించాలని స్పష్టం చేశారు. సింగరేణిలో ఉన్న 39 గనుల్లో కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు వీలుగా డిజిటలీకరణ చేయాలని, అన్ని గనుల్లో అత్యాధునిక కెమెరాలను అమర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి డైరెక్టర్లు శ్రీ సత్యనారాయణ రావు, శ్రీ జి.వేంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) శ్రీ రవి ప్రసాద్, కొత్తగూడెం నుంచి జీఎంలు శ్రీ శామ్యూల్ సుధాకర్( వెల్ఫేర్ అండ్ ఆర్ సీ), శ్రీమతి కవితా నాయుడు(ఐఆర్ అండ్ పీఎం), జీఎం(ఎంఎస్) శ్రీ సురేశ్ బాబు, జీఎం(ఐటీ) శ్రీ రామ్ కుమార్, పీఎం ఈఆర్ పీ శ్రీ హర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి సంతాప సభలో ప్రసంగించిన సాయి సూర్య



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 14/ అక్షరం న్యూస్ :** విద్యావేత్తగా సంఘ సేవకునిగా ఆధ్యాత్మిక ధర్మకర్తగా తెలుగు భాష పండితుడిగా ఏజెన్సీ ప్రాంత ప్రజలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు సుపరిచితులైన మాగంటి సూర్యం అభ్యుదయ భావ కవి గ కవులను కళాకారులను ప్రోత్సహిస్తూ ఈ ప్రాంత కళాకారులలో దాగి ఉన్న కలను బయట ప్రపంచానికి తెలిసే విధంగా ప్రోత్సహిస్తూ అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అటువంటి మాగంటి సూర్యం అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయ సాధనలోనే కొనసాగుతున్న మనవడు మాగంటి సాయి సూర్య సైతం తెలుగు భాష పై అత్యంత ప్రావీణ్యంతో పాల్గొన్న మొదటి వేదిక పైనే తనలో దాగి ఉన్న కవిని పరిచయం చేస్తూ మొదటి ఉపన్యాసం తోనే అందరి ప్రశంసలు మాగంటి సాయి సూర్య అందుకున్నారు. శనివారం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభలో పాల్గొన్న మాగంటి సూర్యం మనవడు సాయి సూర్య ప్రసంగిస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన సీతారాం ఏచూరి కి లాల్ సలాం తెలియజేస్తూ పుట్టుక నీది చావు నీది మధ్యలో జీవితమంతా ప్రజలది అంటూ కవితను ఉచ్చరిస్తూ కటినమైన పదాలను సరళంగా పలుకుతూ మాట్లాడిన ఉపన్యాసం పట్ల వేదిక అలంకరించిన ప్రముఖులు మాగంటి సాయి సూర్య ని ప్రత్యేకంగా అభినందించారు. తన తాత ఆశయ సాధనను పరిపూర్ణం చేసే లక్ష్యంతో విద్యారంగంలోని కొనసాగుతూ ఏజెన్సీ ప్రాంతంలో అందరికీ కార్పొరేట్ విద్య అందించాలని పట్టణంలోని తాతగూడ సెంటర్ నందు ఉన్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను ఆధునికరించి సామాన్య విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తూ లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలకు కో డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మాగంటి సాయి సూర్య చిన్న వయసునుండే తన తాత సూర్యం సూచనలతో ఆయన అభిరుచి కి తగ్గట్టుగా కవితలు కవులు కళాకారులను అనుకరిస్తూ తెలుగు భాష పై పట్టును సాధిస్తూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. అతి చిన్న వయసులోనే కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పబ్లిక్ మీటింగ్ లో ఉపన్యసించటమే కాకుండా అందరి ప్రశంసలు అందుకున్న మాగంటి సాయి సూర్య భవిష్యత్తులో తన తాతగారి పేరు కచ్చితంగా నిలబెడతారని అతని మొదటి ఉపన్యాసం విన్న రాజకీయ నాయకులు అభ్యుదయ భావ వాదులు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## ఇస్సాకు మృతదేహానికి నివాళులర్పించిన మాజీఎంపీపీ దొడ్డశ్రీనివాసరావు...



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొంగల ఇస్సాకు అనారోగ్య కారణంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆయన అనుచరులతో కలిసి ఇస్సాకు కుటుంబాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు,ఇస్సాకు కాలనీలో అందరితో కలిసి మెలిసి ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా పెద్ద తరహాలో హుందాగా ఉండేవాడని ఆయన మృతి కుటుంబ సభ్యులకు కాలనీకి తీరనిలోటని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట,బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు గొడ్ల ప్రభాకర్ ( మాస్),ఆ పార్టీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్నపల్లి పిచ్చయ్య, యువజన నాయకులు గొడ్ల జాన్ వెస్లీ,స్థానికులు ఇస్నపల్లి నరసింహారావు,గొడ్ల సాల్మన్, ఇస్నపల్లి పెద్ద ఎంకటి, కొంగల నాగేశ్వరరావు,చిన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాంబయ్యపల్లిలో పోషణ్ అభియాన్, శుక్రవారం సభ




**చొప్పదండీ /కరీంనగర్, సెప్టెంబర్ 14 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం లోని సాంబయ్యపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం లో పోషణ్ అభియాన్, శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు. అన్న ప్రాసన, సీమంతము, ప్రతిజ్ఞ చేయించారు. తల్లులకి మంగళవారం ప్రాదాన్యత గూర్చి తెలియ చేశారు. ప్రతీ మంగళవారం చొప్పదండి లోని ఆరోగ్య కేంద్రం లో తల్లులకి ఆరోగ్య పరీక్షలు చేయబడతాయని, అలాగే సమీపంలోని గుమ్లాపూర్ ఆరోగ్య కేంద్రం లో కూడా పరీక్షలు నిర్వహిస్తారని తెపియాచేశారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్,సీఎచ్ఓ,అంగన్వాడీ సూపర్ వైజర్ శశి కిరణ్మయి,ఏఎన్ఎమ్, ఆశా, అంగన్వాడీ టీచర్, తల్లులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు,గొప్ప రాజనీతిజ్ఞుడు, ధీరోదాత్తుడు, సీతారాం ఏచూరి





**- కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభలో వక్తలు**
**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ లు**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 14 /అక్షరం న్యూస్ :** కమ్యూనిస్టు యోధున్ని, గొప్ప రాజనీతిజ్ఞుణ్ణి ధీరోదాత్తుడు ని కోల్పోయామని, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికే తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జె.రమేష్ లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం నుండి వామపక్ష భావాలపై మొగ్గుచూపి మార్క్సిస్టు ఉద్యమంలోకి వచ్చి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా, పోలిట్ బ్యూరో సభ్యుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని అన్నారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై . 2005 నుంచి 2017 వరకు ఉత్తమ పార్లమెంటేరియన్ గా పార్లమెంటులో ఉన్నారని అన్నారు. సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా భారతదేశంలో మార్క్సిస్టు ఉద్యమాన్ని అనేక ఆటంకాలను అధిగమించి ముందుకు తీసుకుపోయారని అన్నారు. దేశ రాజకీయాలలో సెక్యులరిజం కాపాడేందుకు విశేషమైన కృషి చేశారని అన్నారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటులో, కామన్ మినిమం ప్రోగ్రాం తయారుచేసి బడుగు బలహీన వర్గాల ఎజెండాను రాజకీయ ఎజెండాగా మార్చిన మహానేత కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు. తన మేధోశక్తితో దేశ రాజకీయాలలో ఒక చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అంతర్జాతీయ రాజకీయాలలో తనదైన శైలి ప్రదర్శించారని, క్యూబా అధ్యక్షుడు ఫెడరల్ కాస్ట్రోతో నిరంతరం చర్చలు చేసేవారని అన్నారు. ఆదర్శవంతమైన జీవనాన్ని సాగిస్తూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు సాగిన ధీరోదాత్తుడు కామ్రేడ్ ఏచూరి అని అన్నారు. కామ్రేడ్ ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి .నర్సారెడ్డి వందన సమర్పణ చేశారు. ముందుగా కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటా పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.సంతాప సభలో

**రాజకీయ మేధావి పోరాటాల దిక్సూచి సీతారాం ఏచూరి..**

1969 ఉద్యమకారులు తిప్పనసిద్దులు

భవిష్యత్తు రాజకీయాలను అంచనా వేస్తూ రాబోయే సమస్యలను ముందే పసిగట్టి పోరాటాల రూపొందించడంలో సీతారాం ఏచూరి దిట్ట. విద్యార్థి దశ నుండి పోరాటాల బాట పట్టి ఢిల్లీ యూనివర్సిటీలో హక్కుల కోసం పోరాడటమే కాకుండా పార్లమెంటు సభ్యుడిగా ఎన్నో ప్రజా ప్రయోజన ప్రజాప్రయోజన నిర్ణయాలలో సీతారాం ఏచూరి కీలకంగా వ్యవహరించారు. ఒకవైపు పోరాటాలు చేస్తూనే మరోవైపు లౌకికవాద రాజకీయ వేదికలను ఏర్పాటు చేయడంలో సీతారాం వెచ్చూరికి మరెవరు సాటిరారు. రాజకీయ మేధావి అయిన సీతారాం ఏచూరి తెలుగువాడవటం మనమందరం గర్వించదగ్గ విషయం

**రావులపల్లి రవికుమార్ సిపిఐ భద్రాచలం నియోజవర్గ నాయకులు**

వామపక్ష ఉద్యమానికి సీతారాం ఏచూరి వేగుచుక్కల నిలిచారు. వామపక్ష పార్టీలతో పాటు బావ స్వరూపం కలిగిన పార్టీలను ఐక్యం చేసి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఏచూరి కీలకంగా వ్యవహరించారు. గత పార్లమెంట్ ఎన్నికలలో కూడా ఇండియా కూటమి అసాధారణ విజయం సాధించడంలో హెచూరి పాత్ర మరువలేనిది. సిపిఐఎం అఖిలభారత కార్యదర్శిగా బాధ్యతలు ఉన్న అచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు. సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఎర్రజెండాల నైక్యం చేసి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాట నిర్వహించడమే ఎచూరి కి ఇచ్చే ఘనమైన నివాళి


**తెలుగు రాష్ట్రాల ఉద్యమాలకు సీతారాం ఏచూరి తో విడదీయలేని బంధం**

కొడాలి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ నాయకులు

తెలుగు రాష్ట్రాల పోరాటాలలో సీతారాం ఏచూరి ది కీలక పాత్ర. 2009వ సంవత్సరంలో మహాకూటమి ఏర్పాటు చేయటంలో సీతారాం ఏచూరి చంద్రబాబు నాయుడు కీలకంగా వ్యవహరించారు. తెలుగు రాష్ట్రాల రాజకీయ పరిస్థితులపై సీతారాం ఏచూరి చంద్రబాబు నాయుడు చర్చించుకున్న సందర్భాలు అనేకం. దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించిన సీతారాం ఏచూరి తెలుగువాడు అయినందుకు ప్రతి ఒక్కరు గర్వించాలి. ఎంతో చరిత్ర గల మాక్సిస్ట్ పార్టీకి అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా మూడు దఫాలు పనిచేసిన సీతారాం ఏచూరి ఎన్నో ప్రజా సమస్యలపై రాజులేని పోరాటం నిర్వహించారు సీతారాం ఏచూరి మృతికి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నియోజకవర్గం తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరికెల్ల తిరుపతిరావు, టి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పట్టణ నాయకులు ఏ .సునీల్ కుమార్,లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రామలింగేశ్వర రావు, ఐలు జిల్లా అధ్యక్షులు ఎం వి ప్రసాద్ రావు, ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప, కొండ రెడ్డి సంఘం జాతీయ నాయకులు ముర్ల రమేష్,లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ చైర్మన్ సాయి సూర్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భద్రాద్రి ఆదివాసి సమితి నాయకులు పూనం వీరభద్రం, రవి వర్మ, కృష్ణ, సిటీ కేబుల్ అధినేత కోడూరు సత్యనారాయణ, యుటిఎఫ్ నాయకులు ఏ వెంకటేశ్వర్లు, విజయ్ మాల మహానాడు నాయకులు దాసరి శేఖర్, అల్లాడి పౌల్ రాజ్, మైనారిటీ నాయకులు మునాఫ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు రమేష్, బాలాజీ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి జీవనజ్యోతి నాగరాజు శ్రీను లక్ష్మణ్ భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు..

# రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలకు అదనపు స్కూల్ బస్ కేటాయించాలి

**-సరిపడా బస్ లు లేక విద్యార్థులు**
**-స్కూల్ ముగిసిన తరువాత ఇంటికి వెళ్ళడానికి మూడు గంటల సమయం**
**-విద్యార్థుల తల్లి తండ్రుల పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంబించిన మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**





**చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 14( అక్షరం న్యూస్ ):** రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల కు నిత్యం 17 గ్రామాల నుండి 350 బాలికలు, 100 బాలురు మొత్తం 450 మంది డే స్కాలర్స్ గా వస్తున్నారని వీరికి రెండు బస్ లు మాత్రమే ఉన్నందున ఒక్కో బస్సు రెండు ట్రిప్పు లు వేయవలసి రావడం తో మొట్ట మొదటి గ్రామ విద్యార్థి ఉదయం 7 గంటలకు బస్ లో బయలు దేరితే చిట్ట చివరి గ్రామానికి బస్సు సాయంత్రం 7 గంటలకు చేరుతుందని, కావున విద్యార్థుల ఇబ్బందులు దృష్టి లో ఉంచుకుని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని అదనపు బస్ మంజూరు చేయించాలని చొప్పదండి తాజా మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో విద్యార్థుల తల్లి తండ్రులు ముఖ్యమంత్రి, రవాణా మంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు రాసిన పదహారు వందల విజ్ఞాపన ఉత్తరాలను పోస్ట్ బాక్స్ లో వేస్తూ పోస్ట్ బాక్స్ ఉద్యమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడు కోసుల దూరంలో ఉన్న ఆదర్శ పాఠశాలకు వెళ్ళడానికి మూడు గంటల సమయం పట్టడం బాధాకరమని భారత, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఏ దేశం లో కూడా పాఠశాల విద్యార్థులు ఇంటి నుండి బడి కి చేరడానికి మూడు గంటలు ప్రయాణించడం లేదని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఇడుములను ప్రభుత్వం పట్టించుకోవాలన్నారు. ఆదర్శ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం దళిత బహుజనులైతే అందులో 80% బాలికలని బడుగు బలహీన వర్గాల విద్యను, బాలికా విద్యను ప్రోత్సహించవలసిన ప్రభుత్వం బడికి వెళ్ళే విద్యార్థులకు బస్ కేటాయించకుండా వారి విద్యకు మోకాలడ్డటం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ తీరు వలన అనేక మంది విద్యార్థిని విద్యార్థులు వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలకు కళాశాలలకు వెళ్తున్నారని అదనపు బస్ కేటాయించి రుక్మాపూర్ మోడల్ స్కూల్ ను నిజమైన ఆదర్శ పాఠశాల గా నిలపాలని ముఖ్యమంత్రి కి, రవాణా మంత్రికి, జిల్లా కలెక్టర్ కు స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉడుత రమేష్ జేరిపోతుల లక్ష్మి, సందనవేణి కొమురయ్య, నీలి లక్ష్మణ్, నీలి మల్లయ్య, బసరవేని తిరుపతి, దీకొండ లచ్చయ్య, గసిగంటి రవి, యామ గంగయ్య, తీగల పరమేష్ ఎరుకల తిరుపతి గౌడ్, ముంజాల అశోక్, బోనగిరి శ్రీనివాస్, మామిడి కనకయ్య దుర్మట్ల గంగరాజు, గుండె వెంకటేష్ ,బొగ్గుట్ల ముని తదితరులు పాల్గొన్నారు.